# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 13 జూన్, 2026 | పేజీలు : 06


## కౌన్సిలర్ దివ్యను ఆశీర్వదించిన మంత్రి సీతక్క



**ప్రజాపక్షం/ములుగు:** ములుగు మున్సిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్ గుగ్గిళ్ళ దివ్య జన్మదినం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో మంత్రి సీతక్క ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి.
ఈ సందర్భంగా మంత్రి సీతక్క కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ములుగు మున్సిపాలిటీ చైర్మన్ చింతని ప్పుల చంద్రకళ, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు సీనియర్ నాయకులు యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# లోతు దుక్కులతో భూమి సారశంతం







**ప్రజాపక్షం/గూడూరు:** యాసంగి పంట అనంతరం భూమిని కలియ దున్నటం వల్ల రైతలకు ఎంతో ప్రయోజనం కలుగుతోంది లోతు దుక్కుల వల్ల భూమి పైపోరలు కిందికి కిందిపోరలు పైకి తిరగ బడి నేల సారవంతగా మారుతుంది.ఇలా చేయడం వల్ల భూమిలో తేమ శితం పెరిగి భూసారం అభివృద్ధి చెందుతుంది. అంతేకా కుండా చీడపీడలు తుగుళ్ల కలుపు వంటి వాటిని నివారించవచ్చు.

**పంటలకు అభించనున్న ఫోషక పదార్థాలు...**
వేసవి దుక్కులు దున్నేముందు పోలంలో గోర్రెల పశువుల మందలను తోలడం వలన అవి విసర్జించే వ్యర్థాలు భూమిలోకి చేరి సేంద్రీయ ఎరువుగా తయారై భూసారం అభివృద్ధికి ఎంతోగానో ఉపయోగప డతాయి. వేసవి దుక్కులు దున్నే ముందు పశు ట్రాక్టర్తో దున్నుతున్న దుక్కులు పశువుల పెంట కంపోస్టు ఎరువు చెరువు మగ్గి వెద జల్లడం వల్ల నేల సారంవంతమై పంట దిగుబడి పెరగడంతో పాటు తేమశాతం పెరుగుతోంది.సాధా రణంగా రైతులు పంట చేతికందగానే పంటల నుంచి వచ్చే ఎండుఆకులు చెత్తాచెదదారం కాల్చివేయకుండా తోతు దుక్కులు చేయటం వల్ల పంట చెత్తాచె దారం ఎండు ఆకులు నేల పోరల్లో కలిసిపోయికుళ్లి పోయి ఎరువుగా మారి పంటకు కావ ల్సిన ఫోషక పదార్థాలు పుష్కలంగా లభిస్తాయి. దీంతో పంట దిగుబడి పెరిగి రైతులకు మేలు చేకురుతుంది.

**తెగుళ్ల నావారణకు దోహదం..**
వేసవి కాలంలో చాలా వరుకు భూమి ఖాళీగా ఉంటుంది.అలాంటి సమయంలో పంటలను ఆశించే అనేక రకాల పురుగులు నిద్రావస్థ దశలో చెత్తాచెదారంలో కొయ్యల కాడల్లో గడుపు తాయి తెగుళ్లను కలుగజేసే శిలీంధాలు వంటివి భూమి లోపల ఆశ్రమయం పోందుతాయి. వీటి శిలీంధ్ర బీజాలు భూమిలో నిల్వ ఎంటాయి. వేసవి దుక్కుల వల్ల భూమి లోపల పోరల్లో ఉన్న శిలీంధ్ర బీజాలు మట్టి తో పాటు నేలపైకి వస్తాయి, అవి ఆధిక ఉష్ణాగ్రతకు గురై వ్యాధి కలుగ జేసే శక్తిని కోల్ఫోతాయి. అలాగే పైకి వయ్యిన చీడ పురుగులు గుడుల్ల లార్వాలు ప్యూపాలను పక్షులు కొంగలు తిని నాశనం చేస్తాయి. అఆగే సాధరణంగా వంటలేని సమయంలో భూమిలో కలుపు మొక్కలు పెరుగుతాయి వేసవిలో లోతు దుక్కుల వల్ల తోతుకు పోతుకుపెయిన కలుపు మొక్కలు నేల పైఫోరల్లోకి చేఉరటం వల్ల అధిక ఉష్ణాగ్రతకు అవి నశి స్తాయి. దీంతో తదు పరి పంటలో కలుపు తాకిడి తక్కువగా ఉంటుంది.

**సేవద్రియ ఎరువులను వేసుకోవాలి**
**-వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్**
రైతులు వేసవి కాలంలో చేపట్టే లోతు ద్కులు భూమి కాలంలో సారవంతతను పెంచడంతో పాటు పంట దిగుబ డిలను గణనీయంగా మెరుగుపరుస్తాయని గూడూరు మండల వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మాలిక్ తెలి పారు.వానావాలం ఆరంభానికి ముందు వేసవి ద్కులు దున్నితే రైతుకు ఎంతో మేలు చుకురుతుంది. భూమిలో తేమ శాతం నిలకడగా ఉండి మొక్కకు ఎంతో మేలు చేకు రుదుంది. దుక్కులు దున్నుకోని భూసారాన్ని పెంపోదించే విధంగా సేంద్రియ ఎరువులను వేసుకోవాలని రైతులు ఖరీఫ్ సీజన్కు ముందే వేసవి ద్కులు చేసుకోవాలని దీని వల్ల ఆరోగ్యకరమైన పంటతో ఆధిక దిగుబడులు సాధించ వచ్చని తెలిపారు. సాగుచేసుకునే ముందుగానే వేసవి దుక్కులు దున్నడం ద్వారా సాగు భూములు సారవంతమ వడమే కాకుండా చీడపీడలు నశీస్తాయి.దీంతో పురుగు మందుల అవసరం కూడా ఏక్కువగా ఉండదు పంట దిగు బడులు పెరుగుతాయి.

## పోలీసులంటే భరోసా, భయం వుండాలి



వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్

**ప్రజాపక్షం/వరంగల్క్రైమ్:** పోలీసులు అంటే సాధారణ ప్రజలు, బాధితులకు భరోసా, నమ్మకం కలిగించాలి, అదే తప్పు చేసిన, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడే వారికి పోలీసు లంటే భయం కలగాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ కమిషనరేట్ పరిధిలో వివిధ విభాగాల్లో నూతనంగా భాద్య తలు చేపట్టిన హన్మకొండ ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, టాస్క్ ఫోర్స్ ఇన్స్ స్పెక్టర్ సుబ్బారెడ్డి, ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్ ఇన్స్ స్పెక్టర్ చేరాలు శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాదపూర్వ కంగా కలుసుకొని మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రజలు మనపై వుంచిన నమ్మకానికి తగ్గట్లు పనిచేయా లని, పారదర్శకంగా విధులు నిర్వహించాలని సీపీ సూచించారు.

## బాల కార్మిక నిర్మూలనకు
# సమీష్టి కృషి: సూర్యచంద్రకళ

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** పరిశ్రమలలో పని చేస్తున్న బాల కార్మికులను గుర్తించి వారి బంగారు భవితను కాపాడాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.వి.పి. సూర్యచంద్రకళ పోలీసు అధికారులకు సూచించారు. బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం ను పురస్కరించు కొని పోలీసు అధికారులతో చర్చించారు. జిల్లాలోని వివిధ పరిశ్రమలలో పనిచేస్తున్న బాలలను గుర్తించి వారిని రక్షించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. పారా లీగల్ వాలంటీర్లు, కార్మిక శాఖ, రెవిన్యూ శాఖ అధి కారుల సమన్వయం తో విస్తృతంగా అవగా హనా కార్యక్రమాలు నిర్వహించాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో అదనపు జూని యర్ సివిల్ జడ్జి జి.అఖిల, అడిషనల్ ఎస్పీ ఏ.నరేష్ కుమార్, శ్రీనివాస్, డి.ఎస్.పిలు సంపత్ రావు, సూర్యనారాయణ, సి.ఐలు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.




## గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శిగా జువారి రమేష్



**ప్రజాపక్షం/జఫర్గడ్ / జనగామ :** మండలంలోని ముఖ్దుంబండతండా గ్రామం అవుసలతండాకు చెందిన జువారి రమేష్ వామపక్ష విద్యార్థి యువ జన ఉద్యమాలలో తనదైన శైలిలో పోరాటం చేస్తూ అంచెలంచెలుగా ఎదు గుతూ ఇటీవల జరిగిన తెలంగాణ గిరి జన సమాఖ్య 3వ జిల్లా మహాసభలో మూడవసారి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో గబ్బెట గోపాల్ రెడ్డి భవనంలో జరిగిన మహాస భలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ నాయక్ ఎన్నుకోవడం జరిగిం దని ఆయన తెలిపారు. నన్ను జిల్లా జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్న సభ్యులకు సానుభూతి పరులకు ధన్యవాధాలు తెలి యజేశారు. తనపై నమ్మకంతో ఈ బాధ్య తను ఇచ్చినటువంటి ప్రజాతంత్ర నాయ కులకు ధన్యవాదాలు తెలిపారు.

## పశువైద్యాధికారులకు సన్మానం

**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలంలోని మల్లికుదుర్ల,వేలేరు గ్రామాలలోని పశువైద్యశాలలకు నూతనంగా బదిలీపై వచ్చిన పశు వైద్య అధికారులు డాక్టర్ రాజశేఖర్,డాక్టర్ కరుణాకర్ రెడ్డి లకు మండలంలోని యాదవ సంఘం అధ్యక్షుడు ఆదరి చినవెంకన్న ఆద్వర్యంలో బదిలీపై వచ్చిన డాక్టర్ రాజశేఖర్‌కు,డాక్టర్ కరుణాకర్‌కు ఘనంగా సన్మానం చేసి స్వాగతం పలుకగా బదిలీపై కరీంనగర్ జిల్లా సైదాపూర్ కు వెల్లిన డాక్టర్ నోముల రణధీర్‌రెడ్డికి ఘనంగా వీడుకోలు పలిపారు ఈసందర్భంగా ఆదరి చినవెంకన్న,మార్క రాజు,సూత్రపు కొమురయ్య తదితరులు మట్లాడుతూ డా,రణధీర్ రెడ్డి గత పదిహేను సంవత్సరాలుగా మండలకేంద్రంలో పశువైద్యాధికారిగా సేవలు చేశారని ఆయన సేవలతో మండలంలో పశుసంపద విస్తారంగా విస్తరించిందని తెలుపుతూ డా,రణధీర్‌రెడ్డి సేవలను మండలంలోని ప్రతిఒక్క రైతు సద్వినియోగం చేసుకోవడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఎడి వెంకట్రాజం, డా,రణధీర్‌రెడ్డి, డా,రాజశేఖర్, డా,కరుణాకర్‌రెడ్డి, ఆదరి చినవెంకన్న, మార్క రాజు, కుమారస్వామి, కొమురయ్య, కూరపాటి సంపత్, కొయ్యడ శంకర్, రమేశ్, రవిందర్, సంపత్, ఇట్టబోయిన భూపతి రాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు పడాలని పోచమ్మ తల్లికి నీళ్లు

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని షాపెల్లి గ్రామంలో వర్షాల కోసం మహిళలు పోచమ్మ తల్లికి నీళ్లు పోసి వేడుకున్నారు. ఈ సందర్భంగా వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుండి ఇంత వరకు వర్షాలు పడకపోవడంతో ప్రజలు, రైతులు ఇబ్బంది పడుతున్నారని వరుణదేవుడు కరుణించి ఈ వర్షాకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని గ్రామంలోని మహిళలందరు బిందెలతో నీళ్లు పోసి పోచమ్మ తల్లికి వేడుకున్నారు.

## ఉపాధ్యాయునిగా మారిన డిసిపి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** పట్టణంలోని శ్రీఉమా మహేశ్వర స్వామి దేవాలయంలో శివాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, పెన్నుల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా డీసీపీ రాజమహేంద్ర నాయక్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు విద్యా సామాగ్రిని పంపిణి చేశారు. ఈ సందర్భంగా డీసీపీ ఉపాధ్యాయునిగా మారి చాక్ పీస్ చేతబట్టి బోర్డుపై రోడ్ సేఫ్టీ అంశాలను రాస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెల్మెట్, సీట్ బెల్ట్, ట్రాఫిక్ నిబంధనలు, డ్రైవింగ్ లైసెన్స్, వాహన భీమా వంటి అంశాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్చకులు సాంబమూర్తి శర్మ, శివాజీ ఫౌండేషన్ సభ్యులు ప్రభాకర్, వినయ్, భరత్, హర్షిత్, గణేష్, వినీత్, సాయితేజ, ఆకర్ష, సాయి ప్రసాద్, సందీప్, వినీత్, కిరణ్, శ్రీకాంత్, భక్తులు పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు, బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బిల్లా సోమారెడ్డి సతీమణి పుష్పలీల (75) దశదిన కర్మలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. వారి వెంట బీఆర్‌ఎస్ మండల పార్టీ నాయకులు, కార్యకర్తలున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం



**ప్రజాపక్షం/కమలాపూర్:** ప్రధాని నరేంద్ర మోడీ 12 ఏళ్ళ పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 13న కరీంనగర్ పార్లమెంట్ పరిధీలో స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బిజెపి మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ తెలిపారు. భీంపల్లిలో పార్టీ శ్రేణులతో ఏర్పాటు చేసిన టిఫిన్ బైఠక్ లో ఆయన మాట్లాడుతూ.... మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో కార్యకర్తలు ఉత్సాహంగా ఈ స్వచ్ఛ కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ప్రైవేటుకు దీటుగా విద్యాబోధన అందిస్తున్న ప్రభుత్వ బడులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పై ఉందన్నారు. అలాగే ఈనెల 16న అన్ని గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. తద్వారా మన ఊరి బడిని కాపాడుకోవాల్సిన వారమవుతామని గుర్తు చేశారు. ఈ సమావేశంలో మండల ఇంచార్జ్, జిల్లా ఓబిసి మోర్చా కార్యదర్శి ఆకుల రాజేందర్, నాయకులు భూపతి ప్రవీణ్, ఎగ్గోజు శ్రీనివాస్, సముద్రాల మొగిళి, రాంపురం రమేష్, జగన్నాథం, తోట శ్రీకాంత్, రాం ప్రసాద్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సిబ్బంది వేతనాలు పెంచాలి




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలకు పెంచాలని, ప్రభుత్వ గ్రాంట్లు కేటాయించి ప్రతి నెల ఒకటో తేదీలోపు వేతనాలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు, తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు టి ఉప్పలయ్య, బొట్ల చక్రపాణి ప్రభుత్వం డిమాండ్ చేశారు.శుక్రవారం ఆర్ట్స్ కాలేజీ నుండి ఆడిటోరి నుండి జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించారు.అనంతరం డిఆర్ఓ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రతి నెల 1వ తేదీనే వేతనాలు చెల్లించేందుకు రూ.50 కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన ప్రకటనను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.తెలంగాణలోని 12,790 గ్రామ పంచాయతీల్లో సుమారు 53 వేల మంది సిబ్బంది, కార్మికులు గ్రామాల పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణ కోసం కీలక సేవలు అందిస్తున్నప్పటికీ, ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ, బీమా వంటి సంక్షేమ సదుపాయాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామ పంచాయతీ సిబ్బందికి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న బకాయి వేతనాలను వెంటనే విడుదల చేయాలని, 2వ పీఆర్సీలో వీరిని గుర్తించాలని, జీఓ నెం.51ను సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి పాత కేటగిరీలను కొనసాగించాలని వారు కోరారు. కారోబార్, బిల్ కలెక్టర్లకు ప్రత్యేక హోదా కల్పించాలని, కార్మికులందరికీ రూ.10 లక్షల బీమా, ప్రమాద మరణాలకు రూ.20 లక్షల నష్టపరిహారం, కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె రామన్న జిల్లా నాయకులు బండ సాంబయ్య, శనిగరపు పురుషోత్తం గాదె కుమారస్వామి, ప్రేమానందం, సుఖేందర్, కుమారస్వామి, శ్రీధర్, మంద రాజు, ఏసుబ్, భోగం రమేష్ సుశీల రాధ రామ ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బోధ నేతర పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి




**ప్రజాపక్షం/కేయూక్యాంపస్:** యూనివర్సిటీలోని బోధనేతర పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని కాకతీయ విశ్వవిద్యాలయం బోధనేతర ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి వల్లాల తిరుపతి అన్నారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకృష్ణ దేవరాయ యూనివర్సిటీలో జాతీయ అధ్యక్షులు హోత అధ్యక్షతన జరిగిన ఆల్ యూనివర్సిటీ సమావేశంలో తిరుపతి మాట్లాడుతూ యూనివర్సిటీలోని బోధనేతర పోస్టులను భర్తీ చేయకపోవడంతో పని భారం పెరుగుతున్నదని కాంట్రాక్టు, తాత్కాలిక ఉద్యోగులకు నేటికీ రెగ్యులరైజ్ కాకపోవడంతో నిరాశకు గురవుతున్నారని ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకుండా పోతున్నదని వేతన సవరణలను సకాలంలో అమలు చేయాలని పెన్షన్, ఆరోగ్య సంరక్షణ, బీమా, పదవి విరమణ ప్రయోజనాలను అందుబాటులో ఉంచాలని సమాన పనికి సమాన వేతనం అందించాలని అన్నారు. ఈ సమావేశానికి ఆల్ ఇండియా యూనివర్సిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్లు పాల్గొని పాలు తీర్మానాలు చేశాయని అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం నుండి బోధనేతర ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బూర నవీన్ కుమార్, తాటి దామోదర్, కృష్ణవేణి, సతీష్, నాలుగో తరగతి ఉద్యోగ సంఘం నాయకులు మొగిలి, ఐలయ్య తిరుమల సింగ్, అంకుస్, తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ వినియోగదారులు ఇకెవైసి పూర్తి చేసుకోవాలి



**ప్రజాపక్షం/చిట్యాల :** మండలంలోని అన్ని గ్రామాల గ్యాస్ వినియోగదారులు జూన్ 30 లోపు ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలని చిట్యాల మండలం తహశీల్దార్ టీ వసంతరావు తెలిపారు. శుక్రవారం తహసిల్ కార్యాలయంలో తహశీల్దార్ వసంతరావు మాట్లాడుతూ చిట్యాల మండలంలోని గ్యాస్ వినియోగదారులు ఎల్ పి జి సేవలు నిరంతరాయంగా పొందాలంటే ఈనెల30 లోపు బయోమెట్రిక్,ఆధార్ ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలని,ఒకవేళ చేసుకొని వినియోగదారులు ఈకేవైసి ప్రక్రియను గ్యాస్ కంపెనీలకు సంబంధించిన యాప్స్ ద్వారా గాని, గ్యాస్ డెలివరీ సిబ్బంది సాయంతో లేదా సమీప గ్యాస్ కార్యాలయం నందు చేసుకోవాలన్నారు. గడువులో ఈకేవైసి పూర్తి చేయని వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వ ఎల్పిజి సబ్సిడీలను, గ్యాస్ సిలిండర్లు గాని పొందలేరని తెలిపారు.ఈకే వైసి చేయించుకోని వినియోగదారులు వెంటనే పూర్తి చేసుకోవాలని మండలంలోని గ్యాస్ వినియోగదారులకు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత

**ప్రజాపక్షం/ఎల్కతుర్తి :** ఎల్కతుర్తి మండలం ఇందిరానగర్ గ్రామానికి చెందిన సందెల విరయ్య ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించిన గ్రామ సర్పంచ్ అంబాల రాజు మృతుడి భార్య సందెల సౌందర్యకు కుటుంబ పోషణకు తోడ్పాటుగా 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సందెల వీరయ్య మరణం వారి కుటుంబానికి తీరని లోటు అన్నారు. అధైర్య పడకండి, గ్రామం మీకు అండదండగా ఉంటుంది అని వారికి సూచించారు. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గ్రామ సర్పంచ్ అంబాల రాజు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కడారి రాజరాం, సాత్తూరి ఐలయ్య, దాసరపు రాజమౌళి, నల్లగొండ శివప్రసాద్, బొంకూరి అనిల్, గొర్రె శ్రీనివాస్, కడారి రవీందర్, కోరే రవి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదానానికి ముందుకు రావాలి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** జూన్ 14న నిర్వహించే ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో రక్తదాన శిబిరాల్లో పాల్గొని రక్తదానం చేయాలని సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.రక్తదానం ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగుల ప్రాణాలను కాపాడటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావచ్చని ఆయన పేర్కొన్నారు. రక్తానికి ప్రత్యామ్నాయం లేదని, స్వచ్ఛంద రక్తదానం మాత్రమే అవసరమైన వారికి సకాలంలో ప్రాణాధారంగా నిలుస్తుందని తెలిపారు. హనుమకొండలోని ఇండియన్ రెడ్ క్రాస్ లో ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నారని, అలాగే వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో కూడా స్వచ్ఛందంగా రక్తదానం చేసే అవకాశం ఉందని చెప్పారు.ఆరోగ్యంగా ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటాలని నిమ్మల శ్రీనివాస్ కోరారు.మీరు చేసే ఒక్క రక్తదానం మూడు ప్రాణాలను కాపాడగలదు అని ఆయన పేర్కొన్నారు. ఆసక్తి గల దాతలు వివరాల కోసం 9949709866 సంప్రదించవచ్చునని కోరారు.

## గ్రామైక్య సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/నడికూడ:** హనుమకొండ జిల్లా నడికూడ మండలం ముస్త్యాలపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ మేకమల్ల వెంకటేష్ ఆధ్వర్యంలో గ్రామైక్య సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ముఖ్యఅతిథిగా ఎంపీడీవో రామకృష్ణ పాల్గొని ఈ వారు మాట్లాడుతూ గ్రామంలోని మహిళా సంఘ సభ్యుల ఆర్థిక అభివృద్ధికి, శిక్షణ, నైపుణ్యానికి గ్రామైక్య సంఘ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామంలోని మహిళ స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొట్ల శ్యామల, పంచాయతీ కార్యదర్శి కరుణాదేవి,ఏఎంసి డైరెక్టర్ ఎండి రంజాన్, ఫీల్డ్ అసిస్టెంట్ శీను, వివో అధ్యక్షురాలు సుజాత, వివోఏ విమల, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు బొట్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి బొట్టును కాపాడుదాం.. గ్రామ భవిష్యత్తును నిలబెట్టుదాం

**ప్రజాపక్షం/నెక్కొండః** ఇవాళ మనం భూమిలోకి పంపే ప్రతి నీటి బొట్టు...రేపటి తరాలకు తాగునీటి భరోసా అనే సందేశంతో వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పత్తిపాక గ్రామ సర్పంచ్ సౌమ్య నాయక్ గ్రామ ప్రజలకు ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. గ్రామంలో ప్రతి ఇంటి వద్ద తప్పనిసరిగా ఇంకుడుగుంత ఏర్పాటు చేసుకోవాలని కోరుతూ వచ్చే నెల రోజుల్లో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఇటీవల భూగర్బ జలాలు క్షీణించడం, వర్షపు నీరు వృథాగా పోవడం, ఇంటి మురుగు నీరు వీధుల్లో నిల్వ ఉండడం వంటి సమస్యలను దృష్టిలో ఉంచుకొని గ్రామ పంచాయతీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటిలో ఇంకుడుగుంత ఏర్పాటు చేయడం ద్వారా వర్షపు నీరు భూమిలోకి ఇంకి భూగర్బ జలాల మట్టం పెరగడమే కాకుండా, గ్రామంలో నీటి కొరత సమస్యను తగ్గించేందుకు దోహద పడుతుందని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి కోసం పాలకవర్గం చేస్తున్న ప్రయత్నాలకు గ్రామస్తులందరూ చేయూతనిస్తూ, ప్రతి ఇంటిలో ఇంకుడుగుంత ఏర్పాటు చేసి ఆదర్శ గ్రామ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని పంచాయతీ విజ్ఞప్తి చేసింది.

## తెలంగాణ రాష్ట్ర కళాకారుల సంఘం కార్యవర్గ సభ్యుడిగా కట్లోజు పాండురంగ చారి

**ప్రజాపక్షం/మహబూబాబాద్:** మహబూబాబాద్ మండలం అయోధ్య గ్రామానికి చెందిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కట్లోజు పాండురంగ చారి తెలంగాణ రాష్ట్ర కళాకారుల సంఘం కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఇటీవల హైదరాబాద్ లో జరిగిన కళాకారుల సంఘం రాష్ట్ర సమావేశం లో రాష్ట్ర నేతలు కట్లోజు పాండురంగ చారిని కార్య వర్గంలోకి తీసుకున్నారు ఈ సందర్భంగా అయోధ్య గ్రామానికి చెందిన పాండురంగ చారి తెలంగాణ మలిదశ ఉద్యమంలో అనేక ధూంధాం కార్యక్రమా లు, పాటలు, మాటలు తో ఉద్యమంలో తనదైన పాత్ర పోషించాడు. తన పాటల ద్వారా కవితల ద్వారా తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశాడు. మహబూబాబాద్ జిల్లాలో ఎక్కడ ఉద్యమం ధూ ఒధాం లు జరిగిన అక్కడికి వెళ్లి పాల్గొని తెలంగాణ ఉద్యమంలో ముందుకు సాగాడు. ఈ సందర్భంగా తన గానం ద్వారా ఎంతో మందిని ఉద్యమం వైపు తీసుకువచ్చాడు. ఈ సందర్భంగా కట్లోజు పాండు రంగాచారి ప్రతిభను గుర్తించిన రాష్ట్ర నేతలు ఖ ట్లోజు పాండురంగ చారి గారిని రాష్ట్ర కార్యవర్గం లోకి తీసుకోవడం జరిగింది.

## పత్తిపాకలో పారిశుధ్య సమస్యలపై వచ్చిన వార్తలు అవాస్తవం: సర్పంచ్ సామ్య

**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండలం పత్తి పాక గ్రామ పంచాయతీలో మంచినీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ సరిగా లేదంటూ ఇటీవల కొన్ని పత్రికల్లో వచ్చిన కథనాలను సర్పంచ్ లా వుడ్యా సామ్య ఖండించారు. గ్రామంలో ప్రతి రోజు ఇంటింటికి నల్లాల ద్వారా మంచినీరు అందిస్తున్నా మని, ఎక్కడైనా లీకేజీలు లేదా సాంకేతిక సమస్య లు తలెత్తితే వెంటనే మరమ్మత్తులు చేపడుతున్నా మని తెలిపారు. తాను సర్పంచ్‌గా బాధ్యతలు స్వీక రించిన వెంటనే రెండేళ్లుగా శుభ్రం చేయని కాలువ లను కార్మికులు, పచాయతీ సిబ్బందితో శుభ్రంగా చేయించి, కాలువల నుండి తీసిన మట్టిని తన స్వ ంత ట్రాక్టర్‌తో గ్రామం బయటకు తరలించామని పేర్కొన్నారు. వేసవి కాలంలో నీటి ఇబ్బందులు త లెత్తకుండా బోర్లను మరమ్మత్తు చేయించి సిద్ధంగా ఉంచామని చెప్పారు. గ్రామంలో పారిశుధ్య నిర్వ హణ నిరంతరం కొనసాగుతోందని, మంచినీటి కొ రత లేదని గ్రామ ప్రజలకు తెలుసని తెలిపారు. కొ ందరు వ్యక్తులు కావాలనే చేస్తున్న దుష్ప్రచారం కా రణంగా వాస్తవాలకు విరుద్ధమైన వార్తలు ప్రచురిత మయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాభివృ ద్ధి, ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమని సర్పంచ్ లా వుడ్యా సామ్య స్పష్టం చేశారు.

## జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** జాతీయ లోక్ అదాల త్‌ను సద్వినియోగం చేసుకుని రాజీ పడదాం సమ స్యలను పరిశ్కరించుకుని రాజమార్గంలో నడవా లని కోరుతూ ఎస్సై సాంబమూర్తి సోషల్ మీడియా ద్వార అవగాహన కల్పిస్తున్నారు.ఈ మేరకు శుక్ర వారం లోక్ అదాలత్ క్యాంప్ నిర్వహణపై పోస్టర్ విడుదల చేసారు.ఈ నెల 11 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు భూపాలపల్లి జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత కార్రక్రమం నిర్వహిస్తున్నట్లు వెల్ల డించారు.రాజీ పడడం వల్ల ఇరు వర్గాలు గెలిచినట్లే అని,గతంలో ఇలాగే చాలా కేసులు పరిశ్కరించబ డ్డాయని,కోర్టు కేసులు ఉన్న మండల ప్రజలు రాజీ మార్గం ద్వారా పరిశ్కరించుకోవాలని తెలి పారు.లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ప్రజలు సదివి నయోగం చేసుకోవాలని సూచించారు.

## మతోన్మాదానికి వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడాలి

### ఎస్ఎఫ్ఐ జాతీయ ప్రధభూన కార్యదర్శి శ్రీజన్ భట్టాచార్య

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** ఎస్ఎఫ్ఐ రాష్ట్ర విస్తత స్థాయి సమావేశం రాష్ట్ర అధ్యక్షులు రజినీకాంత్ అధ్యక్ష తన ములుగు జిల్లా గోవిందరావుపేట మండల కేంద్రం లోని పిఎస్ఆర్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించబడింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీజన్ భట్టా చార్య హాజరై ప్రసంగిం చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మతోన్మాద శక్తులు విద్యా వ్యవస్థను రాజ్యంగ విలువ లను దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తున్నాయని అన్నారు అలాంటి విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా విద్యార్థి సమాజం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ నిర్లక్ష్యం విద్యా వ్యవస్థపైన సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్లనే తరచూ పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీలు జరుగుతున్నాయని విమర్శిం చారు యువత భవిష్యత్తును ప్రమాదంలోకి నేట్టే ఇటు వంటి పరిణామాలను అరికట్టేందుకు పారదర్శకమైన పరీక్షా విధానాన్ని ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయకుండా వాటిని మూసివేసి విధానా లను అనుసరిస్తోందని విమర్శించారు పేద బడుగు బల హీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబా టులో లేకుండా చేసి విద్యను కేవలం ధనికులకు మాత్రమే పరిమితం చేసే పరిస్థితిని సృష్టిస్తోందని అన్నారు విద్య హక్కును కాపాడేందుకు విద్యార్థులు ప్రజాసంఘాలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపుని చ్చారు ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జాతీయ సహాయ కార్యదర్శి హతిక్ హమ్మద్ జాతీయ కమిటీ సభ్యులు శంకర్ మమత రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్ అశోక్ రెడ్డి రాష్ట్ర సహాయ కార్యదర్శులు రంజిత్ రెడ్డి దీపికా శ్రీకాంత్ రాష్ట్ర కమిటీ సభ్యులు భరత్ రాజు స్మరన్ రవి రవితేజ రమేష్ రమ్య పవన్ కృపా విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉపయోగకరంగా ఇ-క్లాసెస్ యాప్

### బిఆర్ఎస్ రాష్ట్రనాయకులు ఏనుగుల రాకేష్‌రెడ్డి




**ప్రజాపక్షం/మహబూబాబాద్:** ఆర్థికంగా వెనుకబడ్డ నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేం దుకు వారికి చేయూతనిచ్చేందుకు ఇక్లాసెస్ యాప్‌ను రూపొందించినట్లు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏను గుల రాకేష్‌రెడ్డి అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యో గాలే లక్ష్యంగా పోటీ పరీక్షలకు సన్నదమవుతున్న విద్యార్థి, నిరుద్యోగులను ఉద్యోగార్థులుగా తీర్చిదిద్ద డమే లక్ష్యంగా ఆయన ప్రత్యేకంగా రూపొందించిన ఉచిత రాకేష్‌రెడ్డి ఇక్లాసెస్ యాప్ ను మహబూబాబాద్ లో మాజీమంత్రి సత్యవతిరాథోడ్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, మాజీఎంపీ మాలోత్ కవిత, మాజీఎ మ్మెల్యే శంకర్ నాయక్, డిఎస్ఎఫ్ఐ జాతీయధ్యక్షుడు డాక్టర్ వివేక్, మహబూబాబాద్ జిల్లాపరిషత్ మాజీ చైర్ పర్సన్ బిందు, మున్సిపల్ మాజీ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమ్మోహన్ రెడ్డి, బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు యాళ్ళ మురలీధర్ రెడ్డి, తదితరుల చేతుల మీదుగా విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల లక్ష్యంగా వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యా ర్థులు, యువతకు నాణ్యమైన విద్యను ఉచితంగా అందించాలనే సంకల్పంతోపేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ మాజీ చైర్మన్ పాల్వాయి రామ్మో హన్ రెడ్డి,వైస్ చైర్మన్ లు యండి ఫరీద్, మార్నేని వెంకన్న,యాళ్ల మురళీధర్ రెడ్డి,మార్నేని రఘు,జెర్రిపో తుల వెంకన్న,మన్యు ప్యాట్నీ, బొడ శ్రీను నాయక్, జిల్లా నుంచి పలువురు నిరుద్యోగ యువకులు పాల్గొ న్నారు.

## మండల సర్పంచ్‌ల ఫోరం నూతన కమిటి ఏకగ్రీవ ఎన్నిక

**ప్రజాపక్షం/పాలకుర్తి :** పాలకుర్తి మండల సర్పంచ్‌ల ఫోరం నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా చెన్నూరు గ్రామ సర్పంచ్ కారు పోతుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా శాతాపురం సర్పంచ్ లోనె శ్రీనివాస్, ఉపాధ్యాక్షురాలిగా వావిలాల సర్పంచ్ విమల, కోశాధికారిగా హత్యా తండా సర్పంచ్ బిచ్చా నాయక్‌లను ఎన్నుకున్నట్లు ఆ సంఘం నాయ కులు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యద ర్శులు మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సిరెడ్డిల ఆదేశాల మేరకు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. మండలంలోని ప్రతి గ్రామ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తామని, సర్పంచ్‌లు అందరినీ సమన్వయం చేసు కుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, సర్పంచ్‌లు రమ్య ప్రశాంత్, లక్ష్మి చంద్రయ్య, స్వరూప పుల్లయ్య, సుధా కర్, కుమారస్వామి, మల్లారెడ్డి, కుమారస్వామి, బాలాజీ నాయక్, యాకూబ్ నాయక్, రజిత, జుమ్మీ లాల్, విమల, నాయకులు రాఘవరావు, భాస్కర్, యాకయ్య, రవి, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

### ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మ ణ్ బాబు



**ప్రజాపక్షం/మంగపేట :** మండలంలో శుక్ర వారం ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మ ణ్ బాబు బాధిత కుటుంబా లను పరమర్శించి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుంది అని ఓదార్చారు. మంగపే టలో కోమటిపెల్లి క్రాస్ రోడ్డులో ఇటీవల అనారో గ్యంతో కొప్పాక హన్మంతరావు మృతి చెందాగా వారి ఇంటివద్దకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అలాగే రాజుపేట గ్రామ ంలో గురువారం రాత్రి ఎడ్ల బండి కి డికొని మృతి చెంది న తెలంగాణ సాధనలో సభ్యుడైనా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయ కులు మలికంటి శంకర్ మృతి చెందాగా వారి స్వగృహ నికి వచ్చి శంకర్ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేస్తూ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చి శంకర్ మృత దేహనికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రగాఢ సానుభూతి తెలిపి శ్రద్ధాం జలి గటించారు. ఈ కార్యక్రమంలో ములుగు నియోజ కవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు భూక్యా జంపన్న మల్లారెడ్డి, ( తాటి కృష్ణ, చిట్టీమల్ల సమ్మయ్య, ఏండి వాలీబాబా, గుండేటి రాజు యాదవ్, ఎడ్లపెల్లి నర్సింహా రావు, కొమరం ధనలక్ష్మి, కర్రీ శ్యాంబాబు శ్రీను, ఏండి హుస్సేన్, ఏడుకొండలు గుడివాడ శ్రీహరి, తెలంగాణ ఉద్యమ కారులు పాల్గొన్నారు.

## లక్ష్మి నృసింహున్ని దర్శించుకున్న ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి

**ప్రజాపక్షం/మంగపేట :** తెలంగాణలో రెండవ యాదగిరి గుట్టగా పిలువబడే మండలంలోని అతి పురాతన పుణ్యక్షేత్రమైన మల్లూరుగుట్ట శ్రీ హేమాచల శ్రీ లక్ష్మి నృసింహస్వామి చెంచు లక్ష్మి ఆదిలక్ష్మి అమ్మ వార్లను శుక్రవారం శాసనమండలి సభ్యులు పింగిళి శ్రీపాల్ రెడ్డి దర్శిం చుకున్నారు. ముందుగా ఆలయం ప్రధాన అర్చకులు ఆలయ సాంప్ర దాయం ప్రకారం పింగిలి పాల్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. అనం తరం గర్భాలయంలో స్వామి వారి పేరిట అర్చకులు ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. చింతామణి జలపాతం హేమచలం మహి మలు ఆలయ స్వామి వారి విగ్రహ విశిష్టతను మహిమలు ఆలయ అర్చ కులు వివరించి వేద మంత్రోచ్ఛారణల మధ్య ఆయనకు ఆశీర్వచనం చేసి స్వామి వారి శేషవస్త్రాలు తీర్థప్రసాదాలను పాల్ రెడ్డికి అందజే శారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజుపేటలో ప్రారంభమైన ఎక్సలెంట్ భాష స్కూల్

**ప్రజాపక్షం/మంగపేట :** మంగపేట మండలం రాజుపేటలో శుక్రవా రం ఎక్సలెంట్ భాష నూతన స్కూల్ ఘనంగా ప్రారంభమైంది. స్కూల్ యాజమాన్యం స్థానిక ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు విద్యావేత్తల సమక్షంలో రిబ్బన్ కట్ చేసి పాఠశాల ప్రారంభోత్సవం చేశారు. గ్రామీ ణ విద్యార్థులకు నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్యను అందించాలనే లక్ష్యంతో ఈ పాఠశాలను ఏర్పాటు చేసి నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ, అనుభవజ్ఞు లైన ఉపాధ్యాయులతో, ఆధునిక సౌకర్యాలతో విద్యార్థుల సర్వతోము ఖాభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఎల్‌కేజీ నుంచి 7 తరగతి వరకు అడ్మిషన్లు ప్రారంభమైనట్లు వెల్లడించారు. పాఠశాల ప్రారంభోత్స వానికి పెద్ద ఎత్తున గ్రామస్తులు తల్లిదండ్రులు హాజరయ్యారు. గ్రామం లోనే ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ రావడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఎక్సలెంట్ భాషా స్కూల్ చైర్మన్ యం.డి యూసఫ్ ష రీఫ్, డైరెక్టర్లు యం.డి ఖాదర్, యం.డి యాకుబ్ షరీఫ్ ఖాన్, ముక్కు న ర్సా రెడ్డి, బండారు నరేంద్ర, లెనిన్ ప్రిన్సిపాల్ అంకం సురేష్, వలసల మోహన్, ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రహదారి ఏర్పాటు చేయాలని తహసీల్దార్‌కు రైతుల వినతి

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలంలోని లక్ష్మి పూర్ వ్యవసాయ భూములకు శాశ్వత రహదారి ఏర్పాటు చేయాలని కోరుతూ సూరారం గ్రామ రైతులు తహసీల్దార్ సత్యనారాయణస్వామికి శుక్రవారం వితని పత్రాన్ని అందించారు.అనంతరం రైతులు మాట్లాడుతూ లక్ష్మి పూర్ శివారులోని యవసాయ భూములకు రహదారి లేక వ్యవసాయ పనుల కోసం వెళ్లే రైతులు అనేక ఇబ్బందులు దుర్కొంటున్నారని అన్నా రు. పంటసాగుకు అవసరమైన ఎరువులు,ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉంటున్నాయని అన్నారు.రహదారి ఎర్పాటు చేయాలని గతంలో మూ డు సార్లు వినతి పత్రాలను అందించినా అధికారులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేసారు.శాశ్వత రహదారి ఏర్పాటుతో రైతుల అభివృ ద్ధికా సహకంగా ఉంటుందని అన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పం దించి రహదారి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరి నట్లు వెల్లడించారు.

## ఆర్డీవో ఉమారాణికి వినతిపత్రం అందించిన కాలనీ వాసులు

**ప్రజాపక్షం/ నర్సంపేట :** జనాల మధ్యలో ఉన్న సెల్ టవర్ తొలగించి ప్రజల ఆరోగ్యం కాపాడాలి స్థానిక కౌన్సిలర్ శివరాత్రి స్వామి, సోల్తి రవికుమార్, సోల్తి సారయ్యలు డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణం లోని ఆర్డీవో ఉమారాణి, మున్సిపల్ కమిషనరల్ భాస్కర్‌లకు వేర్వేరుగా వినతిపత్రాలను అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని పాకాల రోడ్, తెలంగాణ కాలనీలోని పేరాల సమ్మారావు వారి ఇల్లు (హౌస్ నెం. 466/282ఏ) పైన ఏర్పాటు చేసిన ఎయిర్టెల్ టవర్‌కు సుమారు ఎనిమిది సంవత్సరాలు పూర్తయ్యాయి. ప్రస్తుతం ఉన్న టవర్‌ను 5జితో పాటు 6జి సాంకేతికతకు కూడా అప్ గ్రేడ్ చేయడానికి చర్యలు చేపడుతున్నట్లు సమాచారం ఉండటంతో కాలనీవాసులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ టవర్ కారణంగా తమ ఆరోగ్య, భద్రతపై ప్రతికూల ప్రభావం పడుతుందనే ఆందోళన గురవుతున్నారన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఇబ్బందులు కలుగుతాయనే భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.ఈకార్యక్రమంలో కాలనీ వాసులు బైరి నాగరాజు, పైడయ్య, వాసు, శ్రీనివాస్, గండు రవి, కిరణ్, సాంబయ్య, పున్నం చందర్, తరుణ్, చింటు తదితరులు పాల్గొన్నారు.

## వంట కార్మికులకు అవగాహన కల్పించిన ఎచ్ఎం

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రంలోని పీఎం హైస్కూల్ లో ప్రధా నోపాధ్యాయురాలు జ్ఞానమాల ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వంట కార్మికులచే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్చి 23 నుండి విద్యార్ధులకు సెలవులు ఇచ్చన సందర్భంగా ఈ నెల 15 నుండి స్కూల్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో జిల్లా విద్యాధికారి రాజు ఆదేశాల మేరకు వంట రూములను సున్నం వేయించి వంట పాత్రలను శుభ్రం చేసుకోవాలన్నారు. ప్ర భుత్వ పాఠశాల లోనే నాణ్యమైన విద్యతో పాటు ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తుందని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జయరాము లు గౌడ్, వెంకటేష్, మహేందర్, ఉమారాణి, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన డిసిఓ

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో రామయంపేట సొసైటీ కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం డిసిఓ పద్మ సందర్శించారు. కొనుగోలు ప్రక్రియను పరిశీలించి త్వరత గతిన కొనుగోలును పూర్తి చేసి రైస్ మిల్లులకు ధాన్యం పంపించాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ నర్సింలు, సెక్రెటరీ జ్యోతి, సెంటర్ ఇన్చార్జి స్వామి, రైతుల పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రానికి చెందిన గుజ్జ నరసయ్య (85) అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మెదక్ నియోజకవర్గ ఇనార్జి కంటారెడ్డి తిరుపతిరెడ్డి మృతుని కుటుంబ సభ్యులకు నాయకుల ద్వారా రూ.5 వేల రూపాయల ఆర్ధిక సాయాన్ని అందించడం జరిగంది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చలమేటి నాగరాజు, యూత్ అధ్యక్షులు మావురం రాజు, లచ్చపేట రాములు గౌడ్, లక్ష్మి నర్సింలు, తాడెం మల్లేశం ఉన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి..

**ప్రజాపక్షం/కొమురవెల్లి:** యువత మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని ఎస్ఐ మహేష్ అనాన్నరు.సిద్దిపేట పోలీస్ కమిషనర్ రశ్మి పెరుమాళ్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల పరిధిలోని కిష్టంపేట గ్రామంలో నార్కోటిక్ డ్రగ్స్‌తో తనిఖీలు నిర్వహించారు.ఈ సంధర్భంగా గ్రామంలోని కిరాణ షాపులు,టీ కొట్టులు,పాన్ షాపులు,ఇతర అనుమానస్పద ప్రాంతాల్లో నాశనం చేసుకోకూడదని అన్నారు.జిల్లాను గంజాయి రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరు పోలీసులకు సహకారించాలని కోరారు.మీ ప్రాంతంలో ఎవరైనా గంజాయి మత్తు పదార్థాలు విక్రయించిన అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100కు లేదా 1908 నెంబర్లకు సమాచారం అందించాలని సూచించారు.

# పార్టీ బలోపేతానికి బి ఎల్ ఏలు వారదులుగా పని చేయాలి

### ఫిషరీ స్ చైర్మన్ మెట్టు సాయికుమార్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం



**ప్రజాపక్షం/నర్సాపూర్:** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి బిఎల్ఏ లు వారదులుగా పని చేయాలని పీషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం అన్నారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ కళ్యాణ మండపంలో నియోజకవర్గ స్థాయి బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం లు హాజరై మాట్లాడారు. ఏ ఒక్క ఓటరు పేరు ఓటర్ జాబితా నుంచి తొలగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని అన్నారు. అనంతరం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం చేపడుతున్న ఎస్ఐ ఆర్ ప్రక్రియ ప్రజాస్వామ్యం బలపడేటట్లు జరగడం లేదన్నారు. ఎస్ఐ ఆర్ ప్రక్రియ బిజెపి కనుసైగాలో కొనసాగుతుందని అన్నారు. ఎస్ఐ ఆర్ ప్రక్రియలో ముఖ్యంగా నకిలీ ఓట్లు, డబ్బులు ఓట్లు తొలగించడం జరగాలి అయితే ఇప్పటికే ఎస్ఐఆర్ ప్రక్రియ జరిగిన బీహార్, పశ్చిమ బెంగాల్ తో పాటు పలు రాష్ట్రాలను గమనిస్తే అక్కడ నకిలీ ఓట్లు, డబ్బులు ఓట్లు తొలగించడం పక్కనపెట్టి బిజెపి వ్యతిరేక ఓట్లను తొలగించడం జరిగిందన్నారు. ఈ నెల 25 నుంచి జూలై 21 వరకు బిఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలు స్వీకరిస్తారని ఈ నెల రోజులు చాలా కీలకమైంది అని ఈ సమయంలో పార్టీ తరఫున నియమించిన బిఎల్ఎలు వారితో కలిసి పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ ఓటర్ జాబితా అత్యంత కీలకమైందని ప్రతి బూత్ స్థాయిలో బిఎల్ఏలు సామర్థవంతంగా పని చేసే అర్హులందరికీ ఓటు హక్కు కల్పించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, మున్సిపల్ చైర్మన్ లక్ష్మి రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయా గ్రామాల సర్పంచులు, బిఎల్ఏలు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై అత్యాచారం చేసిన వ్యక్తిని శిక్షించాలి

### విహెచ్‌పి నాయకుల డిమాండ్

**ప్రజాపక్షం/రామాయంపేట:** ఖమ్మం జిల్లాలలో 12 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారం చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని విహెచ్‌పి, భజరంగ్‌దళ్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా తెలంగాణ ప్రాంత సత్సంగ్ సహ ప్రముఖ్ పుట్టి మల్లేశం మాట్లాడుతూ ఈనెల 6న ఖమ్మం జిల్లాలో మైనర్ బాలికపై అత్యాచారం చేసిన మహమ్మద్ గౌస్‌ను ఎన్‌కౌంటర్ చేయాలన్నారు. బాదిత కుటుంబానికి విహెచ్‌ని అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మహిళలు, బాలికలపై జరుగుతున్నయ అత్యాచారాల పట్ల ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించి బాదితులకు న్యాయం చేయాలన్నారు.

అత్యాచారం చేసి ఆదారాలు లేకుండా ఉండేందుకు భవనంపై నుండి కిందకు పడేసి ఆదారాలు లేకుండా ప్రవర్తించాడన్నారు. ఇలాంటి జిహాది తీవ్రవాదిని కఠినంగా శిక్షించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయల వల్ల హిందువులపై దాడులు జరుగుతున్నాయన్నారు. ఈకార్యక్రమంలో ప్రఖండ ఉపాధ్యక్షులు వెంకటేశం, జిల్లా శారీరక ప్రముఖ్ పోచమ్మల ప్రసాద్, పట్టణ భజరంగ్‌దళ్ సహ ప్రయెజక్ చింతల రేవంత్‌తో పాటు తదితరులు ఉన్నారు.

# దమ్ముంటే ఇంటి దొంగ పేరు బయటపెట్టాలి

### మీనాక్షి నటరాజన్ వ్యవహారంపై సీట్ విచారణకు సీఎం ఆదేశాలు ఇవ్వాలి ఎమ్మెల్యే చింతాప్రభాకర్ డిమాండ్



**ప్రజాపక్షం / సంగారెడ్డి :** మీనాక్షి నటరాజన్ వ్యవహరంలో కాంగ్రెస్ పార్టీ అంతర్గత రాజకీయాలపై రాష్ట్ర ప్రజలకు సమాదానం చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ డిమాండ్ చేశారు. సంగారెడ్డిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయలో చింతాప్రభాకర్ విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్‌పై ఆరోపణ చేయడానికి ముందు కాంగ్రెస్‌లో జరిగిన పరిణామాలపై స్పష్టత ఇవా ్వలని ఆయన అన్నారు. మీనాక్షి నటరాజన్‌కు అన్యాయం జరిగిందని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నప్పటికి ఆమె నామినేషన్ ప్రక్రియ కు ఆటంకం కలిగిలా సమాచారం ఇచ్చింది కాంగ్రెస్ నాయకులేన్న ఆరోపణలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. నామినేషన్ నిలిచిపోవడానికి కామాలు ,పుల్‌స్టాప్‌లే కారణమని చెప్పడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని విమర్శించారు. జాతీయ స్థాయిలో నాయకురాలి ఆపిడవిట్ లో తప్పులు జరగడ కాంగ్రెస్ వైపల్యమేనని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సన్నిహితుడిగా చెప్పబడుతున్న వ్యక్తే మీనాక్షి నటరాజన్ కు వెన్నుపోటు పొడిచాడనే ఆరోపణలపై కాంగ్రెస్ మౌనం ఎందుకు పాటిస్తోందని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో జరుగుతున్న అంతర్గత విభేదాలను దాచిపెట్టేందుకే బిఆర్ఎస్ పై ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. మద్యప్రదేశ్‌కు చెందిన బీజేపి మంత్రులు తెలంగాణ కాంగ్రెస్ నాయకులే సమాచారం ఇచ్చారని ఆధారాలతో చెబుతున్నప్పటికి దానికి సమాదానం చెప్పకుండా బీఆర్ఎస్ పై విమర్శలు చేయడం సరైందని కాదని అన్నారు. హరీష్‌రావు చేస్తున్న విమర్శలు ఊహగానాలు కాదని, ప్రభుత్వ వైపల్యాలు ,అవనీతి, అంశాలపై ఆదారాలతోనే ప్రశ్నలు లేవనెత్తున్నారని చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. కాంగ్రెస్‌లోని కో వర్డుల వ్యవహారాన్ని బయటపెట్టేనందుకే హరీష్‌రావు పై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని అన్నారు. మీనాక్షి నటరాజన్ వ్యవహారంపై సీఎం రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించి పూర్తి నిజాలు ప్రజల ముందుకు తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి వర్గానికి చెందిన వ్యక్తులు ఈ వ్యవహారంలో పాత్ర పోషించారనే ఆరోపణలపై కాంగ్రెస్ నాయకులు ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. అలాగే ముఖ్యమంత్రి కోసం రూ. 100 కోట్లతో నిర్మిస్తున్నట్లు చెబుతున్న గెస్ట్‌హౌస్ ,యూనిఫామ్, టెండర్లు ప్రభుత్వ వ్యయాలు ,హెలికాప్టర్ అద్దె ఖర్చులు, వంటి అంశాలపై హరీష్‌రావు లేవనెత్తిన ప్రశ్నలకు కాంగ్రెస్ సమాదానం చెప్పాలని కోరారు. సంగారెడ్డిలో ఓటమి పాలైన జగ్గారెడ్డికి ప్రజల మద్దతులో పలు మార్లు ఎన్నికైన హరీష్‌రావును విమర్శించే నైతిక హక్కు లేదని వ్యాఖ్యానించారు. రైతులు,పేదలు, యువత సమస్యలపై సమాదానాలు చెప్పలేక కాంగ్రెస్ నేతలు వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని ఆరోపించారు.

కాంగ్రెస్ కోవర్డులు ఉంటే వారిని బయటపెడతామని చెబుతున్న జగ్గారెడ్డి నిజంగా దమ్ముంటే మీనాక్షి నటరాజన్ కు సీటు రాకుండా అడ్డుకున్నట్లు ఆరోపణ ఎదుర్కొంటున్న వ్యక్తి పేరును వెల్లడించాలని చింతా ప్రభాకర్ సవాల్ విసిరారు. ఫార్మసిటీ రద్దుతో రాష్ట్రానికి రావాల్సిన పరిశ్రమలు ,ఉద్యోగాలు ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయాయని రైతులు ,పేదలు, యువత సమస్యలపై సమాదానం చెప్పలేక కాంగ్రెస్ నాయకులు దారి మళ్లించే రాజకీయాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన

### ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మనోహరాబాద్ మండలం పర్కిబండ గ్రామానికి చెందిన మాజీ జడ్పిటిసి ఎల్లంకి నారాయణ గౌడ్ సోదరుడు అరుణ్ గౌడ్, తుపాకులపల్లికి చెందిన మాజీ ఉప సర్పంచ్ కిష్టయ్య లు ఇటీవల మృతి చెందగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి శుక్రవారం వారి నివాసాలకు వెళ్లి పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ హరికృష్ణ, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రమణ గౌడ్, మన్సూర్, సర్పంచ్ మొతిబాయి లక్ష్మ ణ్ సింగ్, మాజీ సర్పంచ్ లు పూల అర్జున్, వెంకటేష్, మాధవ రెడ్డి, ఉప సర్పంచ్ మహేష్, ఉప సర్పంచుల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు పంచమి రేణు కుమార్, నాగభూషణం, వార్డు సభ్యులు నరహరి, భాస్కర్, మల్లేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంతయ్య, నాగేష్, రవిశంకర్, రాజు, నవీన్, రమేశ్, భూషణం, యాదగిరి, ఆనంద్, నాగరాజు, నరేష్, శ్రీశైలం, శ్రీనివాస్, దుర్గయ్య, రఫీద్, రవి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన వెంకట నారాయణ రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్, శుక్రవారం వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి రూ.5 వేల రూపాయలు ఆర్ధిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మెన మల్లేశం, ఉప సర్పంచ్ మహేందర్, రమేష్, నర్సింలు, అబ్బాస్, స్వామి, కనకయ్య, నారాయణ,సురేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 16న జాబ్ మేళా

**ప్రజాపక్షం / సంగారెడ్డి :** జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాది అవకాశాలు కల్పించేందుకు జిల్లా ఉపాది కార్యాలయం ఆద్వర్యంలో ఈ నెల 16న ఉదయం 10.30 గంటలకు సంగారెడ్డి పట్టణంలోని ఆడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ప్రభుత్వ ఐటిఐ నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాది కల్పనాధికారి బి. రవి కిరణ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొని ఉపాది అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఎంపిక ప్రక్రియ సంబందిత సంస్థ ప్రతినిధులు నేరుగ నిర్వహిస్తారని తెలిపారు. జాబ్ మేళలో ప్రముఖ సంస్థలు పాల్గొన వివిధ విబాగాల్లో అభ్యర్థులను నియమించుకోనున్నాయని పేర్కొన్నారు. ఫ్లిప్‌కార్డు సంస్థలో పీకింగ్ స్కానింగ్ పోస్టులకు 30 ఖాళీలకు అర్హత ఎస్.ఎస్.సి ,ఇంటర్మీడియట్ వయస్సు 1835 సంవత్సరాలు వేతనం రూ. 16వేల నుండి రూ. 25 వేల వరకు ఉంటుందని తెలిపారు. లక్ష్మి మార్కెంటింగ్ సంస్థలో సర్వీస్ టెక్నీషియన్ , 4 పోస్టులు ఖాళీలు గలవని అర్హత ఎస్ఎస్‌సి ఐటిఐ వయస్సు 1835 సంవత్సరాలు వేతనం 16వేల నుండి రూ. 25వేలు, ఉంటుందని తెలిపారు. శ్రీరామ్ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థలో మార్కెటింగ్ అకౌంట్స్ విభాగంలో 15 ఖాళీలు ఉన్నాయని అర్హత ఏదైనా డిగ్రీ వయస్సు 1825 సంవత్సరాలు వేతనం రూ. 16వేల నుండవ రూ 25వేల వరకు ఉంటుందని తెలిపారు. ఆపోలో పార్మాసీలో పార్మసీ అసిస్టెంటు పోస్టులు 100 ఖాళీలు ఉన్నాయని అర్హత ఎస్ఎస్‌సి/ఇంటర్/డిగ్రీ , ఏయూ స్మాల్ పైనాన్సలో రీజినల్ బ్రాంచ్ మేనేజర్ సెంటర్ మేనేజర్ కలెక్షన్ వెర్టికల్ తదితర పోస్టులకు 30 ఖాళీలు ,ఎస్ఎస్‌సి పియుసి, డిప్లొమా /ఐఐటి/ డీగ్రీ ,లక్ష్మి మార్కెంటింగ్ సంస్థలో సర్వీస్ టెక్నిసియన్ 4 పోస్టులు గలవు, విద్యార్హత ఎస్ఎస్‌సి అభ్యర్థులు తమ విద్యార్హత ధ్రువపత్రాలు ,ఆదార్‌కార్డుర, బయోడేటా పాస్‌పోర్డు సైజు ఫోటోలతో హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు జిల్లా ఉపాది కార్యాలయం సంగారెడ్డి పోన్ నెంబర్ 08455271010 సంప్రదించాలని తెలిపారు.

## వర్క్ ఫ్రమ్ హోమ్ పేరుతో మోసం..

బిటెక్ విద్యార్థి ఆత్మహత్య..

**ప్రజాపక్షం/బెజ్జంకి:** వర్క్ ఫ్రమ్ హోమ్ జాబ్ కోసం డబ్బులు చెల్లించి మోసపోయి మనస్తాపానికి గురై పురుగుల మందు సేవించి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని గూడెం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు తాడూరి వెంకటేష్ (40) కు ఇద్దరు కుమారులు సంతానం.వ్యవసాయం చేసుకుంటు కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.భార్య గత రెండు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మరణించింది.పెద్ద కుమారుడు రుతిక్ రోషన్ (19) హైదరాబాద్‌లోని మల్లారెడ్డి కళాశాలలో బిటెక్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు.తన మొబైల్ ఫోన్ కు 7678493547 నెంబర్ నుండి వర్క్ ఫ్రమ్ హోమ్ ద్వారా డబ్బులు గురై ఈ నెల 12న రాత్రి ఇంటి వద్ద బాత్‌రూమమ్‌లో పురుగుల మందు సేవించి పడి పోవడంతో గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి మృతి చెం దినట్లు తెలిపారు.మృతడి తండ్రి ఇచ్చిన పిర్యాధు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు, హెడ్ కానిస్టేబుల్ అంజయ్య తెలిపారు .

## ప్రజారోగ్య రక్షణలో వైద్యుల పాత్ర ఎంతో ముఖ్యం

తొర్రూరు ఏరియా ఆసుపత్రి జనరల్ సర్జన్‌గా డాక్టర్ విజయ్‌కుమార్

**ప్రజాపక్షం/ తొర్రూరు :** ప్రజా ఆరోగ్యరక్షణలో వైద్యుల పాత్ర ఎంతో ముఖ్యమని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్‌రాజు అన్నారు. తొర్రూరు ఏరియా ఆసుపత్రికి బదిలీపై వచ్చిన జనరల్ సర్జన్ డాక్టర్ అలువాల విజయ్‌కుమార్ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ సుగుణాకర్‌రాజు మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వచ్చే పేదలకు మెరుగైన వైద్యం అందించి, ప్రభుత్వ ఆసుపత్రి పట్ల ప్రజలకు నమ్మకం కలిగించాలన్నారు. డాక్టర్ విజయ్‌కుమార్ తొర్రూరు ప్రాంత ప్రజలకు సుపరిచితులని, వారి అనుభవం ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ గిరిప్రసాద్, డాక్టర్ శంకర్, అనిల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ ద్వారా రైతులకు విత్తనాలు ఎరువులు అందించాలి

సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న

**ప్రజాపక్షం/గార్ల:** మండల పరిదిలో కల్తీ విత్తనాల విక్రయాలను అరికట్టాలని కోరుతూ స్థానిక తమశీల్దార్ శారదకు శుక్రవారం నాడు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న మాట్లాడతూ ఈ సంవత్సరం వ్యవసాయ సిజన్ ప్రారంభం అవుతున్న సందర్భంగా,అన్నదాతలకు సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు ప్రభుత్వ సత్వరమే అందజేసి రైతులను అదుకోవాలని కోరారు.మండల పరిదిలో నకిలీ విత్తనాల విక్రయాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరాతూ స్థానిక తహశీల్దార్ శారదకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల సహయ కార్యదర్శి రాగం రమేష్, జనార్ధన్,భూక్య హరి, భూక్య పూల్‌సింగ్,సింగు రమేష్, మాగం లోకేష్, ఇరుగు వెంకటేష్, రాగం, కృష్ణయ్య, దొడ్డ రాంబాబు, వెంకన్న తదితరులు పాల్గోన్నారు.

# ఫీజుల దొపిడి చేసే ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థలపై కఠినచర్యలు తీసుకోవాలి

అనుమతిలేకుండ నడుస్తున్నవిద్యాసంస్థలను వెంటనే మూసివేయాలి

జిల్లాలో పుస్తకాలు, యూనిఫాంల పేరిట వ్యాపారం చేయవద్దని డిఈఓకుఏఐఎస్ఎఫ్ వినతి

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జెర్రిపోతుల జనార్ధన్



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు, ఫీజుల దోపిడికి పాల్పడుతూ విద్యను వ్యాపార వస్తువుగా మార్చి విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాట మాడుతున్న విద్యాసంస్థలపై జిల్లా యంత్రాంగం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఎఐఎస్ఎఫ్ సిద్దిపేట జిలాల కార్యదర్శి జెర్రిపోతుల జనార్దన్ డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు దోపిడిని అరికట్టాలని కోరుతూ శుక్రవారం ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారి శాస్త్రీకి వినతి పత్రం అందచేశారు. ఈసందర్భంగా జిల్లా కార్యదర్శి జెర్రిపోతుల జనార్ధన్ మాట్లాడుతూ విద్య అందిరకి హక్కు అయినప్పటికి జిల్లాలో అనేక ప్రేవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు వ్యాపారంగా మార్చి తల్లిదండ్రుల జేబులు ఖాళీ చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు నియంత్రణ నిబంధనలు పూర్తిగా పక్కకు పెట్టి ఇష్టారాజ్యంగా వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. పాఠశాల ప్రవేశాల్లో అడ్మిషన్ ఫీజులు,ప్రత్యేక ఫీజులు, అభివృద్ధి నిధులు,రవాణా చార్జీలు, ఇతర పేర్లతో అధిక మొత్తాలు వసూలు చేస్తూ తల్లిదండ్రులపై తీవ్రమైన ఆర్థికభారం మోపుతున్నారన్నారు. అంతేకాకుండ యజమాన్యాలు నిర్దేశించిన దుకాణాల నుండి పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాం కొనుగోలు చేయాలని బలవంతం చేస్తూ నిబంధనలకువిరుద్ధంగా వ్యవహరిస్తున్నారన్నారు. కేవలం నర్సరీ విద్యార్థులకు సుమారు 4వేల రూపాయల పుస్తకాలను అంటగట్టి తీవ్ర దోపిడికి గురిచేస్తున్నారన్నారు.పాఠ్యపుస్తకాలను, యూనిఫాంలు, నోట్‌బుక్స్, స్కూళ్లలో అమ్మవద్దని జిల్లా వ్యాప్తంగా డిఈఓ సర్క్యులర్ జారీ చేయాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ అనుమతులు, గుర్తింపులు. అవసరమై మౌళికసదుపాయాలు లేకుండ కొని విద్యాసంస్థలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయన్నారు. అలాంటి విద్యాసంస్థలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిబంధనలను ఉల్లంఘీస్తున్న పాఠశాలలను గుర్తింపు,వాటివ అనుమతులు రద్దు చేయాలని కోరారు. విద్యాను సేవగాకాకుండ వ్యాపారంగా మార్చిన కోట్ల రూపాయలు ఆర్జిస్తున్న కార్పొరేట్ విద్యా మాఫీయాపై ప్రభుత్వ ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రుల సమస్యలను పరిష్కరించటంలో అధికారులు విఫలమైతే ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిరసనలు, ధర్నాలు, విద్యాశాఖ కార్యాలయాలు ముట్టడి లాంటి పోరాట కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈమేరకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారికి అందచేశారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సంగేం మధు, వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ల నరేష్, నాయకులు మహేశ్, శంకర్, రఘ తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ జైలు కంది నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి తనిఖి

జిల్లా న్యాయ సేవాదికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య



**ప్రజాపక్షం / కంది:** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ,రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద వారి ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మేన్ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి సూచనలతో జిల్లా న్యాయ సేవాదికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య సెంట్రల్ జైలు కంది నందు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీ నందు న్యాయమూర్తి సెంట్రల్ జైలు నందు ఉన్న బెరక్లూ, గదులు, వంట గది ,బాత్రూంలు జైలు ఆవరణ మొత్తం తిరిగి పరిశీలించి ఖైదీలకు జైలులో ఉన్న సదుపాయాలను భోజనం గూర్చి అడిగి తెలుసుకున్నారు. అన్ని ఖైదీల బ్యారక్లను క్షుణ్ణంగా పరిశీలించి వారికి కావాల్సిన అవసరాలు, సదుపాయాలు అన్ని అందించేలా చూడాలని జైలు సూపరంటెండెంట్‌కు తెలియజేసారు. వారికి సమయానిక బైల్స్ ,ములాఖత్, అందుతున్నాయని అన్నారు. కేసులు పరిష్కరించేందుకు న్యాయ సేవలుఏ పొందేందుకు ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని ఖైదీలకు తెలియపరిచారు. ఖైదీల కోసం వన్డే కూరగాయలు, బియ్యం, ఉన్న రూమ్ ని కూడా తనిఖీ చేయడం జరిగింది. జైల్లో ఉన్న లీగల్ ఎయిడ్ క్లినిక్ కూడా పరిశీలించడం జరిగింది. ఈ తనీఖీ నందు జిల్లా న్యాయ సేవాదికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య జైలర్ సత్తయ్య, సుదీర్, కుమార్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం , న్యాయ అవగాహన సదస్సు

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య




**ప్రజాపక్షం / సంగారెడ్డి :** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ,రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ,జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి.భవాని చంద్ర ఆదేశాల ప్రకారం శుక్రవారం సంగారెడ్డిలోని నర్సింగ్ కళాశాల నందు ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్బంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ బాల కార్మికత్వం సమాజానికి శాఫమని ,ప్రతి బాలుడికి విద్య ఆరోగ్యం ,రక్షణ, కల్పించడం అందరి భాద్యత అని పేర్కొన్నారు. బాల కార్మిక (నిషేదం ,నియంత్రణ) చట్టం ,విద్య హక్కు చట్టం ,బాలల హక్కులకు సంబందించిన వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టడం చట్టరీత్య నేరమని బాల కార్మికులను గుర్తించినట్లయితే సంబందిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. పిల్లలను విద్యకు దూరం చేయకుండా పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని పిలుపు నిచ్చారు. బాలల సంక్షేమం భద్రత ,హక్కుల పరిరక్షణలో ప్రతి ఒక్కరు బాగస్వాములు కావాలని తెలిపారు. ఎవరికైన న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైన న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం సంగారెడ్డిని సంప్రదించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాఅధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ యాదయ్య, స్కోప్ ఎన్జీ ఉప్పలయ్య, సంగారెడ్డి టౌన్ ఎసై సర్దార్ ,నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్, అద్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు కాడా బడిబాట

ప్రభుత్వ పాఠశాలల్లో చేరి నాణ్యమైన విద్యను పొందాలి ఉపాధ్యాయులు

**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కంబాలపల్లి ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో భాగంగా ఎర్రకుంట తండా సురేష్ నగర్ కొల్లాపురం బొద్దు గొం డ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఎర్రకుంట తండాలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనుల కాడ వద్ద ప్రత్యేక సమావేశం నిర్వహించి గ్రామస్థులకు ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్బంగా ఉపాధ్యాయులు రామస హా యం శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక సౌకర్యాలతో పాటు ఆంగ్ల మాధ్యమంలో బోధన డిజిటల్ తరగతులు కృత్రిమ మైధస్సు ఎవన్ ఆధారిత అభ్యసం తొలిమెట్టు కార్యక్రమం పోటి పరీక్షలకు ప్రత్యేక శిక్షణ వంటి అనేక అవకాశాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు మూనిఫాంలు రుచికరమైన మధ్యాహ్న భోజనం అల్పాహారం క్రీడలు యోగా శిక్షణతో పాటు వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని పేర్కోన్నారు.ఒకటో తరగతి నుండి పదోవ తరగతి వరకు నాణ్యమైన విద్యను అందిస్తున్న కంబాలపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని గ్రామస్థులకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఉపాద్యాయులు అక్కెర సోమేశ్వర్ మహంవాళి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గోన్నారు,

## తొర్రూరు డిపో మేనేజర్‌గా ప్రసూన లక్ష్మీ



**ప్రజాపక్షం/ తొర్రూరు :** డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్‌గా కె.ప్రసూన లక్ష్మి నియమితులయ్యారు. ఈ మేరకు ఆర్టీసీ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ డిపో లో డిపో మేనేజర్‌గా ప్రసూనలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు డిపో మేనేజర్‌గా పని చేసిన పద్మావతి తార్నాక ఆర్టీసీ ఆసుపత్రి పీవోగా బదిలీపై వెళ్లారు. నూతన డిపో మేనేజర్‌కు సహచర సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి మాట్లాడుతూ ఆర్టీసీ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. డిపో ఆదాయం పెంచేందుకు సిబ్బంది సహకారం అందించాలని కోరారు.

## నెక్కొండ మండల ఉప సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సింగం శ్రావణి ప్రశాంత్

**ప్రజాపక్షం/నెక్కొండః** తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బొట్ల కార్తీక్ ఆదేశాల మేరకు నెక్కొండ పట్టణంలో నిర్వహించిన సమావేశంలో నెక్కొండ పట్టణ ఉప సర్పంచ్ సింగం శ్రావణి ప్రశాంత్‌ను నెక్కొండ మండల ఉప సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వరంగల్ జిల్లా ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దండా నరేష్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రావణి ప్రశాంత్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉప సర్పంచ్‌ల సమస్యల పరిష్కారం, గ్రామాభివృద్ధి, స్థానిక సంస్థల బలోపేతం కోసం సమిష్టిగా కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. సమావేశంలో ఉప సర్పంచ్‌ల ఫోరం నాయకులు, ప్రజా ప్రతినిధులు, సభ్యులు పాల్గొని శ్రావణి ప్రశాంత్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## అంతర్జాతీయ హరిత మిత్ర అవార్డు గ్రహీతకు అభినందనలు

**ప్రజాపక్షం/నెక్కొండః** పర్యావరణ పరిరక్షణకు విశేష కృషి చేసిన అంతర్జాతీయ హరిత మిత్ర అవార్డు అందుకున్న వన ప్రేమికుడు సమ్మయ్యను వరంగల్ అదనపు కలెక్టర్ గణేష్ అభినందించారు. హనుమకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో గ్రీన్ ఎన్జీవోస్ పర్యావరణ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ వర్షపాతం పెరిగి చెరువులు నిండాలంటే, రైతులకు మెరుగైన పంటలు రావాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. అమెరికాలోని లూసియానా యూనివర్సిటీ ఆధ్వర్యంలో పూణేలో నిర్వహించిన కార్యక్రమంలో హరిత మిత్ర అవార్డు అందుకున్న సమ్మయ్య సేవలను ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ, మున్సిపల్, మెప్మా అధికారులు, పర్యావరణ ప్రేమికులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని వక్తలు పేర్కొన్నారు.

## పపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం

**ప్రజాపక్షం/నర్సంపేట:** నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ గా పాల్గొన్న స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ బాల కార్మికులు లేని బాల కార్మిక రహిత నూతన సమాజాన్ని నిర్మించడానికి సమాజం లోని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా జూన్ 12న ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం నిర్వహిస్తారన్నారు. బాలకార్మిక వ్యవస్థ వలన బాలలు విద్య, ఆరోగ్యం, రక్షణ మరియు సంతోషకరమైన బాల్యాన్ని కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్, వనప్రేమి గోకా రామస్వామి, ఏఎస్ఆర్ సంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్, వంగళ రవి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఉపాధి హామీ చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయొద్దు

**ప్రజాపక్షం/నర్సంపేట:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విబిజి రాంజీ నూతన ఉపాధి హామీ చట్టాన్ని తెలంగాణలో అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐకేఎంఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచర్ల బాలరాజు డిమాండ్ చేశారు. గురువారం నర్సంపేటలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరిచే విధంగా కేంద్ర ప్రభుత్వం కొత్త విధానాన్ని తీసుకొచ్చిందని విమర్శించారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులపై ఆధారపడే కూలీలు, ముఖ్యంగా మహిళలు తీవ్రంగా నష్టపోతారన్నారు. ఉపాధి హామీ పనుల్లో యాంత్రీకరణను ప్రోత్సహించడం వల్ల కూలీలకు ఉపాధి అవకాశాలు తగ్గే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఈసమావేశానికి జక్కుల తిరుపతి, బొమ్మెడ సాంబయ్య, కుర్రి ఐలయ్య, భీమగాని మల్లయ్య, ఇట్టబోయిన తిరుపతి, పనికర రవి, సల్పాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 19న కాశిబుగ్గలో ఉచిత కంటి వైద్య శిబిరం



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు జన్మదినం పురస్కరించుకొని జూన్ 19న నిర్వహించనున్న ఉచిత కంటి వైద్య శిబిరం పోస్టర్‌ను ఎర్రబెల్లి ప్రదీప్ రావు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఎర్రబెల్లి వినీత్ రావు శుక్రవారం ఆవిష్కరించారు. శంకర్ హాస్పటల్ సౌజన్యంతో కాశిబుగ్గలోని కెవిఎస్ ఫంక్షన్ హాల్‌లో ఈ ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వినీత్ రావు మాట్లాడుతూ సమాజంలోని పేద, నిరుపేద ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ శిభిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కంటి పొర, రెటీనా తదితర కంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అందరికీ ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి తదుపరి చికిత్సపై వైద్యులు సూచనలు అందజేస్తామని తెలిపారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఆరోగ్య సేవలను పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కందిమల్ల మహేష్, ఎస్‌సి మోర్చా జిల్లా అధ్యక్షులు మార్టిన్ లూథర్, సీనియర్ నాయకులు కర్నే రవీందర్, కోమాకుల నాగరాజు, బోరిగం నాగరాజు, ఆకుతోట రాజు, బల్మూరి రాజు, ప్రభాకర్, శ్రీకాంత్, శ్రీనివాస్, వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కనసన్నలోనే మట్టి మాఫియా



**ప్రజాపక్షం/నర్సంపేట :** ఎమ్మెల్యే మాధవరెడ్డి కనసన్నలోనే మట్టి మాఫియా నడుస్తుందని, అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇరిగేషన్, రెవెన్యూ అధికారుల నుండి అక్రమంగా అనుమతులను పొంది మట్టి దందా నిర్వహిస్తున్నారని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి విమర్శించారు.నర్సంపేట పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెవెన్యూ అధికారులపై కాంగ్రెస్ పార్టీ నాయకుల మట్టి మాఫియా, మోరం మాఫియా దాడిని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు మట్టి మాఫియాగా మారారని, నర్సంపేటలో ఎన్ని చోట్ల మట్టికి అధికారులు అనుమతులు ఇచ్చారు ఎంత మట్టిని తరలించారు ఎమ్మెల్యే ప్రజలకు చెప్పాలన్నారు. ప్రజల సంపదను కొద్ది మంది కాంగ్రెస్ నాయకులకు ఎమ్మెల్యే దోచిపెడుతున్నాడని, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారం ముసుగులో మట్టి దందా నిర్వహిస్తున్నారని, అనుమతులు ఇచ్చిన అధికారుల పైన ఎంక్వైరీ చేయాలని, మట్టి దందాతో రాష్ట్ర ప్రభుత్వం నష్టపోతుందని, నిబంధనలు పాటించాలని అడిగిన అధికారుల పైన ఈ రకంగా విచ్చలవిడిగాదాడులు చేస్తారని ప్రశ్నించారు. మట్టి టిప్పర్ లకు పోలీస్ ఎస్కార్ట్ పెడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, మాజీ ఎంపీపీ నల్లా మనోహర్‌రెడ్డి, రాష్ట్ర ఖనజాభివృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్ నాడెం శాంతికుమార్, కౌన్సిలర్లు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు, వార్డు అధ్యక్షులు, యూత్ ప్రధాన కార్యదర్శి, పట్టణ మహిళా కార్యదర్శి, మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## యూరియా కొనుగోలు ఫర్టిలైజర్ యాప్‌లోనే



**ప్రజాపక్షం/నల్లబెల్లి :** రైతులు వ్యవసాయా సాగం వినయోగించే యూరియాను పర్టిలైర్ యాప్‌లోనే కొనుగోలు చేయ్యాలని వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల వ్యవసాయాధికారి బన్న రజిత సూచించారు . శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేధికలో పర్టిలైజర్ డిలర్లతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగ వ్యవసాయాధికారి రజిత మాట్లాడుతూ ఎరువుల విక్రయానికి రైతులకు తప్పని సరిగా డిలర్లు రశిధు ఇవ్వాలని తెలిపారు. స్టాక్ రిజిష్టర్ తప్పని సరిగా నిర్వహణ చేయ్యాలని, రైతులకు నానో యూరియా, డిఎపిపై అవగాహన కల్పించాలన్నారు. రైతుల భూ విస్తీర్ణతను బట్టి యూరియా బస్తాల సరఫర ఉంటుందని అదనపు బస్తాలు ఇవ్వడం ఉండదని దీనిని పర్టిలైజర్ డిలర్లు గమనించాలని తెలిపారు. పర్టీలైజర్ దుకాణల డిలర్లు యూరియాను బ్లాక్ మార్కెట్‌కు తరలించిన, అమ్మినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటమని చెప్పారు. ఈ కార్యక్రమంలో పర్టిలైజర్ డిలర్లు, ఎఈఓలు పాల్గోన్నారు.

## పార్టీ కోసం పనిచేసే వారికి గుండెల్లో పెట్టుకుంటాం...

**ప్రజాపక్షం/ఖిలావరంగల్:** పార్టీ కోసం పనిచేసే వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని, పార్టీకి ద్రోహం చేసిన వారికి తగిన గుణపాఠం చెబుతామని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ ఎంఎల్ఏ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 11, 29 డివిజన్ల బూత్ లెవెల్ ఏజెంట్స్ సమావేశాన్ని శుక్రవారం రామన్నపేటలోని మణిదీప గార్డెన్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆశీర్వాదం, దేవుని అనుగ్రహం, కార్యకర్తల కృషితో 4 సార్లు ఎంఎల్ఏగా గెలుపొందడం జరిగిందని, నాకు ఏ బిజినెస్ లేదని, నాకు ఉన్న పనల్లా ప్రజా సేవ తప్పా అధికారం ఉన్న లేకున్నా ప్రజల మధ్యలో ఉన్న అధికారంలో ఉన్నప్పుడు వినూత్న కార్యక్రమాలు ప్రజల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేశానని, కరోనా సమయంలో ప్రజలకు అండగా ఉన్నానని దాదాపు 60వేల కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందిచానని, వైద్య సేవలు అందేలా చూశానని, రాబోయే రోజుల్లో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గులాబీ జెండా ఎగురుతుందని, ప్రజలకు ఏ సమస్య వచ్చినా ఆ సమస్య పరిష్కారానికి కృషి చేశానని, పార్టీ మారిన వారి విషయంలో కార్యకర్తల అభీష్టం మేరకు నడుచుకుంటామని, కష్టకాలంలో ఉన్న కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా చూసుకుంటానని, రాబోయే రోజుల్లో పార్టీ కోసం కష్టపడ్డ వారికి తప్పకుండా గుర్తింపు వచ్చే విధంగా కృషి చేస్తానని, కొందరు స్వార్థంతో పార్టీలోకి వచ్చి పదవులు పొంది మరల పార్టీలు మారొచ్చు. వారితో మాకు పోయింది ఏమి లేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి సమిష్టిగా పనిచేయాలని, త్వరలో పార్టీ కమిటీలు ఏర్పాటు అవుతాయని, పార్టీ సభ్యత్వ నమోదును ఈ సారి ఆన్‌లైన్‌లో చేపట్టనున్నామని, మనం పోరాట ఉద్యమ పార్టీగా, అధికార పార్టీగా, ఇప్పుడు ప్రతిపక్ష పార్టీగా మనం సమర్థవంతంగా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ మెంబర్ దర్శన్ సింగ్, కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, మాజీ కార్పొరేటర్లు వద్దిరాజ్ గణేష్, జోరిక రమేష్, నాయకులు రామ్మూర్తి, ఇన్‌చార్జి కాయిత రఘువీర్ రెడ్డి, సదాంత్, ప్రసాద్, షఫీ, రాము, రమేష్, చందు, జగన్, శేఖర్, వాసు, వివేక్, ఎలీషా, దివ్య, దీప్తి, పాల్గొన్నారు.

## ప్రమీల కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/గణపురంః** గణపురం మండలంలోని చెల్పూర్ మాధవరావుపల్లి కాలనీకి చెందిన పబ్బ ప్రమీల ఇటీవల మృతి చెందగా తెలంగాణ తొలి శాసనసభాపతి, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి వారి కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించారు. ప్రమీల పెద్దకర్మ సందర్భంగా హాజరై కుటుంబాన్ని అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రమీల మృతి వారి కుటుంబానికి తీరని లోటని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బైరగాని కుమారస్వామి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ టెక్నోస్కూల్‌లో ఎన్‌సిసి సర్టిఫికెట్ ప్రదానోత్సవం

**ప్రజాపక్షం/నర్సంపేట:** నర్సంపేట మండలం లక్నేపల్లిలోని బాలాజీ టెక్నో స్కూల్లో 2024–25, 2025–26 విద్యా సంవత్సరంలో శిక్షణ పూర్తి చేసుకున్న 48 మందిఎన్‌సిసి క్యాడెట్స్ అందరికీ ఎన్‌సిసి పదవ బెటాలియన్ ఆఫీసర్ హవల్దార్ కమలాకర్, రోహిత్ లు,ఎన్‌సిసి సెకండ్ ఆఫీసర్ ఎండి రియాజుద్దీన్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. ఇందులో 45 మంది విద్యార్థులు ఏ గ్రేడు, ముగ్గురు బిగ్రేడు పొందారు. ఈకార్యక్రమానికి బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఎన్‌సిసి అనేది భారత సాయుధ దళాల యువ విభాగం. ఇది పాఠశాల, కళాశాల విద్యార్థులకు క్రమశిక్షణ, నాయకత్వం, దేశభక్తిని అలవర్చే స్వచ్ఛంద సంస్థ అని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, విద్యార్థులు ,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు , ఎన్‌సిసి క్యాడేట్స్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ కింద పడి మెకానిక్‌కు తీవ్ర గాయాలు

**ప్రజాపక్షం/గణపురంః** గ్రామ శివారులోని అప్పయ్యపల్లి రోడ్డుపై ప్రమాదం చోటు చేసుకుంది. రోడ్డుకు వాటర్ క్యూర్ చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ మెకానిక్ వెంకన్న ట్రాక్టర్ కింద పడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వెంకన్నను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో ఆయనకు శరీరంపై తీవ్ర గాయాలు అయినట్లు తెలుస్తోంది. ప్రమాదానికి గల పూర్తి కారణాలు ఇంకా తెలియరాలేదు. వెంకన్న ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఈ ఘటనతో స్థానికంగా ఆందోళన నెలకొంది.